# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 304 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.23.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు పార్టీ బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు భేటీ కానున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజకీ యాల్లో కీలక మార్పులకు నాంది పడుతున్న వేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ నేతలతో ఈరోజు కీలక సమావేశం నిర్వహించను న్నారు. ఈ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరగనుంది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఈ సమావేశంలో ముఖ్య పాత్ర పోషించనున్నారు. ఈ సమావేశం వల్ల పార్టీ బీసీ నేతలకు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిం చడమే కాకుండా, వారిని మరింత చైతన్యవంతం చేయడానికీ అవకాశం ఏర్పడనుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా కుల గణన చేపట్టడం, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా , ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించా లనే ప్రభుత్వ నిర్ణయం నేప థ్యంలో, ఈ భేటీ ప్రాధా న్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్నదనే సంకేతాన్ని మరింత బలంగా చాటడానికి, ఈ భేటీ ద్వారా నాయకత్వం ఒక స్పష్టమైన కార్యాచరణ రూపొందించనుంది. బీసీ నేతల భాగస్వామ్యం తో రాబోయే రోజుల్లో ప్రభుత్వ విధానాలను, సంస్కరణలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి బిసి నేతలకు కర్తవ్య బోధన చేసేందుకు గాను ఈ సమావేశం నిర్వహించనున్నారు.

## సచివాలయంలో మిషన్ భగీరథ పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

హాజరైన మిషన్ భగీరథ ఈ ఎన్.సి. కృపాకర్ రెడ్డి, ఇతర అధికారులు మిషన్ భగీరథ నీటి సరఫరా వివరాలను మంత్రికి నివేదించిన అధికారులు ఇప్పటి వరకు ఎక్కడా తాగునీటి సమస్య లేదని తెలిపిన అధికారులు ఏదేని గ్రామంలో సమస్యల తలెత్తిన వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్న అధికారులు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని చెప్పిన అధికారులు మంత్రి సీతక్క వేసవి లో ఎలాంటి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు చెక్ చేయాలి విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశాలు పంప్ హౌస్ మోటర్లలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలి ఈఎన్సీ నుంచి గ్రామ స్థాయి వరకు మిషన్ భగీరథ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి ప్రతి రోజు తాగు నీటి సరఫరాపై జిల్లా అధికారులతో



సమీక్ష చేపట్టి నివేదిక సమర్పించాలి ఎక్కడైన సాంకేతిక సమస్యలు తలెత్తినా తక్షణం పరిష్కరించాలి సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నందున, ఈ వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల కు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం

## టన్నెల్ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి!

### సంఘటన స్థలానికి బయలుదేరి వెళ్లిన మంత్రులు అధికారులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

ఐదేళ్ల సుధీర్ఘ విరామం తర్వాత. నాలుగు రోజుల కిందటే టన్నెల్ సొరంగ పనులు ప్రారంభమైన సంగతి పాఠకులకు తెలిసిందే, కాగా ఈరోజు ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో.పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన వాళ్లు, లోపల చిక్కుకు పోయిన కార్మికులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. కాగా.. హుటాహుటిన రంగంలోకి దిగిన అధికారులు సహాయ క చర్యలు ప్రారంభించారు. గాయపడిన కార్మికులను స్థానిక జెన్‌కో ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఇప్పటి వరకు ముగ్గురు కార్మికులను బయటకు తీసుకురాగా. తీవ్రంగా గాయాలైనట్టు తెలుస్తోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి సంఘటన స్థలానికి బయలుదేరిన మంత్రులు, అధికారులు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద పైకప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే రేవంత్ రెడ్డి.. అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికా రులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక



చర్యలు అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగే షన్ అధికారులు ప్రత్యేక హెలీకాప్టర్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి బయలుదేరారు.

## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

### దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

## చిమలపాటి రాదాభాయి చిత్ర పటం వద్ద నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



రఘునాథపల్లి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) చిమలపాటి మహేందర్ జీ తల్లి రాదాభాయి, ఇటీవలే స్వర్గస్తులు కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

## సీఎం రేవంత్ ను తక్కువ అంచనా వేయద్దు

### రేవంత్ లెక్కలు అంచనా వేయలేక ఓడిపోయాం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

రేవంత్ దెబ్బ కొడితే మామూలుగా ఉండదు 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న నన్నే ఓడగొట్టిండు. పి.సి.సి చీఫ్ అయిన రెండేండ్లలోనె కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిండు. ముందు బీజెపిని కతం చేసిండు తర్వాత మనల్ని ఓడించిండు. వయసులో చిన్నవాడైన రేవంత్ కు రాజకీయ పరిణితి ఎక్కువ. దూరదృష్టతో రేవంత్ రాజకీయాలు చేస్తున్నాడు ఆయన వ్యూహాలతో చాలా జాగ్రత్తగా ఉండాలి బీఆర్ఎస్ మీటింగ్ లో కేసిఆర్ వాఖ్యలు

## యాసంగి పంటకు నీరివ్వండి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హరీశ్‌రావు లెటర్.

సిద్దిపేట నివాస్ న్యూస్

ఫిబ్రవరి 22 సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి పంటకు నీరిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఇందుకోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేసి, కాల్వల ద్వారా సాగునీరు విడుదల చేయాలన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హరీశ్‌రావు లెటర్ రాశారు. నాలుగేండ్లుగా రంగనాయక సాగర్ కాల్వల ద్వారా పంటలకు నీరిస్తున్నామని లెటర్‌లో పేర్కొన్నారు. ఈ యాసంగి సీజన్ పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందించాలని కోరారు. రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో




ప్రస్తుతం 1.84 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని, యాసంగికి పూర్తిస్థాయిలో నీరు ఇవ్వాలంటే మరో 2.5 టీఎంసీలు అవసరమన్నారు. మిడ్ మానేరు నుంచి రెండు విడతలుగా రంగనాయక సాగర్‌లోకి నీళ్లు పంపింగ్ చేసేలా ఇరిగేషన్ ఆఫీసర్లను ఆదేశించాలని లెటర్‌లో పేర్కొన్నారు.

## ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 22 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు. అసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధలు కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పాస్లు జారీ. మీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్లు జారీ. భద్రతా కారణాల రీత్యా పాస్లు ఉన్నవారికే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి. ఈనెల 28న సచివాలయంలో సిఎం అధ్యక్షతన మంత్రివర్గం భేటీ. 2025 – 26 బడ్జెట్ కు ఆమోదం తెలపనున్న కేబినెట్.



# శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఆలయ ఆవరణలో ఉన్న క్రయవిక్రయ కేంద్రాలను నియమిత స్థలానికి కేటాయించి ఆలయం అందరికీ అగుపడేలా చేయాలి ప్రత్యేక ఆకర్షణగా ఆలయానికి ముఖద్వారం నిర్మాణం చేయాలని విజ్ఞప్తి ఆలయ ఆవరణలో అన్యమతస్తులు పూజా సామాగ్రి విక్రయించకుండా చూడాలి పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం మఖ్తల్ మఖ్తల్ వాసులమైన మేము శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని అత్యంత పవిత్రంగా హనుమంతుడిని ఇలవేల్పుగా భావిస్తారని కేవలం మఖ్తల్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం స్వామి వారికి భక్తులు ఉన్నారన్న విషయం విదితమే. జాతీయ రహదారి పక్కగా ఉన్న మన దేవాలయం , ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన హనుమంతుడి విగ్రహం ఆ రహదారి గుండా ప్రయాణించే ఎందరో ప్రయాణికులకు , భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అయితే ఇటీవల ఆలయ పరిసరాల్లో జరుగుతున్న స్వల్ప నిర్మాణాలు , వీధి వ్యాపార కేంద్రాల వలన , ప్రత్యేక సందర్భాలలో వేసే బ్యానర్ల వలన ఆలయ ఆవరణ పూర్తిగా మూసివేయబడి భక్తుల దర్శనానికి బాగా ఇబ్బంది కలిగించుచున్నాయి. కావునా వాటిని తొలగించి పరిమిత సంఖ్యలో పరిమిత స్థలములోనే క్రవిక్రయ కేంద్రాల నిర్వహణ జరిగేలా చూడాలని కోరారు. సంగంబండ రోడ్డుకు వెళ్ళే మార్గములో లేదా ఆలయ ప్రాంగణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయము అనే ముఖద్వారము లేదా బోర్డు సూచిక ను ఏర్పాటు చేయాలనీ మఖ్తల్ వాసులందరి తరపున కోరుతున్నామని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రస్తుతం అన్య మతస్తుల పూజా సామాగ్రి , పువ్వుల దుకాణాల నిర్వహణ జరగడం కూడా భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నది. వాటిపై కూడా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. శనివారం , అమావాస్య , పౌర్ణిమ వంటి ప్రత్యేక దినాల్లో ఆలయ సందర్శన చేసే భక్తుల సంఖ్య ఎక్కువ. ఆ సందర్భంలో వాహన పార్కింగ్ సమస్య వలన కూడా చాలమంది కుటుంబాలతో వచ్చే భక్తులు చిన్నారులు



, సీనియర్ సిటిజన్స్ చాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మురుగు నీటి సమస్య కూడా తీవ్ర ఇబ్బందిని కలుగచేస్తున్నదని ఆ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నామని దయచేసి మఖ్తల్ పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం తరపున చేయు విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పై సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆలయ ప్రతిష్టను పవిత్రతను కాపాడాలని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కర్ని కృష్ణమూర్తి ,మహేష్ సాగర్ , మంజునాథ్, భీమేష్, వంశీ,నాని ,వినయ్,ప్రదీప్, నరసింహ మరియు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ రూపంలో తెలంగాణలోకి తెలుగుదేశం : ఏపీ సీఎంను విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం : అడహాక్ కమిటీ మెంబర్ నర్సింగరావు

నివాస్ న్యూస్ నర్సంపేట

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లో కి వస్తున్నారని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గ అడహాక్ కమిటీ మెంబర్ అడుపా నర్సింగ రావు తీవ్రంగా హెచ్చరించారు నర్సంపేట నియోజక వర్గ తెలుగు దేశం కార్యాలయంలో మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారంటే కెసిఆర్ కు ఎందుకింతభయం , ప్రాంతాలపేరిటవైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్ధబుద్ధితోవ్యవహరించిన "కేసీఆర్" చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఎర్పాటుకు తెలుగుదేశంవైకరితెలుపాలంటే ,తెలంగాణ కు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా? రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా? కేసీఆర్ తాను టీఆరెస్ ను బీఆరెస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగోచ్చు , తెలంగాణ గడ్డ పై పుట్టిన తెలుగు దేశం ను చంద్రబాబు నాయుడు ని విమర్శించడం మానుకోవాలిని హెచ్చరించారు . మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పోందాలని చూస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారని



అన్నారు. బీఆరెస్ విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవడం మంచిది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు..


# అనారోగ్యంతో బాధపడుతున్న గొల్ల కోటేశ్వరరావు ని పరామర్శించిన పినపాక ఎం.ఎల్.ఎ పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపాడు మండలం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

బూర్గంపాడు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు కీ చెందిన గొల్ల కోటేశ్వరరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి కోటేశ్వరరావు ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నారేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

టీజీ దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజాభవన్లో ఆయన మాట్లాడారు. 'రాహుల్ హామీ మేరకే కులగణన చేపట్టాం. బిసిల సంఖ్యపై గతంలో కెసిఆర్ కాకి లెక్కలు చెప్పారు. కానీ మేం అత్యంత పకడ్బందీగా సర్వే నిర్వహించాం. ఇంటి యజమానులు చెప్పిన లెక్క లే మా దగ్గర ఉన్నాయి. 1.12 కోట్ల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి' అని ఆయన పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామీణ వైద్యులు

నివాస్ న్యూస్ నర్సంపేట


ప్రొఫెసర్ కోదండరాం సార్ తెలంగాణ సాధన ఉద్యమంలో జేఏసీ చైర్మన్గా కీలకమైన పాత్ర పోషించడమే కాకుండా తాను ఒక ప్రజా ప్రొఫెసర్ గా, ప్రజా మేధావిగా అనేక దశాబ్దాలుగా విద్యా, వైద్య రంగాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కావాలని కృషి చేస్తున్న ప్రజా మేధావి. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి ప్రజలందరికీ ఆరోగ్యం అందడంలో ఆర్ఎంపీ ఎంపీల పాత్ర కీలకమైనదని గుర్తించారు కాబట్టే కోదండరాం కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని బలంగా డిమాండ్ చేస్తున్నారు. దీన్ని జూనియర్ డాక్టర్స్, ఐఎంఏ డాక్టర్లు అపార్థం చేసుకుని ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కోదండరాం సార్ కి మద్దతుగా ఆయన చిత్రపటానికి నర్సంపేట అమరవీరుల స్తూపం వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ అనుభవివైద్య సంఘాల సమైక్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏ వెంకటనారాయణ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదికకు నిరంతరం అండగా నిలుస్తూ ప్రజల ఆరోగ్యం కోసం తపిస్తున్న కోదండరాం సార్ కి అండగా నిలవడం అందరి బాధ్యత అని తెలిపారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ శిక్షణ ఇవ్వడానికి తగిన ప్రణాళిక రూపుదిద్దుకుంటున్నది.



తెలంగాణ వైద్య మండలి దాడులను ఆపడానికి కేసులు ఎత్తి వేయడానికి కోదండరాం సార్, ఉమ్మడి వేదిక తన వంతు ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగమే పిసిసి ప్రెసిడెంట్ ని కలిసి వారి ద్వారా చెప్పించడం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ద్వారా ఆపే ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు పి మధు, ఎండి సిరాజుద్దీన్, ధనంజయ్ డివిజన్ నాయకులు కే భరత్ కుమార్, ఎన్ సుధాకర్, గులాంబాబా, కే వెంకటేశ్వర్లు ఎం రాజు,అంకుశావళి, రాములు, కుమార్, యాకాంతం, విజయ్, ఇబ్రహీం,మురళి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి పరామర్శ


## 50కేజీ ల బియ్యం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



ములుగు తాడువాయి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

తద్వాయి మండలంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా కుమారులైన సతీష్, వెంకన్న,వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మతి బడే నాగజ్యోతిస్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎం.పీ.పీ పాయం నరసింహారావు యాప నారాయణ ,చేల లక్ష్మి, మంకిడి లక్ష్మి, పిడబోయిన సుగుణ, నాలి కాంతారావు, ఇర్ప.విజయ, నాలి రమేష్, చింత సమ్మక్క, పాయం నర్సింగారావు, ఊరికే రమేష్, చెన్నూరి వెంకన్న, పాయం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో త్వరలో మహిళల రక్షణకు సురక్ష యాప్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22

ఏపీలో మహిళల రక్షణ కోసం 'సురక్ష' పేరుతో మహిళా దినోత్సవం(మార్చి 8వ తేదీ) నాటికల్లా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవాలని హెూంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో ఆమె సమీక్షించారు. ప్రతి జిల్లాలో సురక్ష బృందాలను పెట్టి నిఘా పెంచాలని సూచించారు.

# తనయుడి చేతిలో తండ్రి దారుణ హత్య





నివాస్ న్యూస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడ్ ప్లస్ మెడికల్ హాలు ముందు దారుణం చోటు చేసుకుంది. తండ్రిపై కొడుకు కత్తి తో దాడి చేసి హతమార్చాడు సుమారు 10-15 కత్తి పోట్లు పొడవటంవతో తీవ్ర గాయాలు కాగా పక్కనే ఉన్న శ్రీకర ఆసుపత్రికి తరలించారు.కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాల కారణంతోనే తండ్రి పై తనయుడి దాడి చేసినట్లు గుర్తించారు పోలీసులు.సికింద్రాబాద్ లాలా పేట కు చెందిన ఆర్ ఎల్ మొగిలి అనే వ్యక్తిని తన కన్న కొడుకు సాయి కుమార్ వెంటాడి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాడు దగ్గరలోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతిచెందాడు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు

# అధైర్య పడొద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



మల్హర్ రావు : అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ అన్నారు.శనివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దుద్దిళ్ల పొసక్క, బోడ సమ్మక్క కుటుంబాలకు, మహాముత్తారం మండలంలోని సింగారం అనారోగ్యంతో బాధపడుతున్న బొబ్బిలి మొగిలిని, బోర్లగూడెం గ్రామంలో అజ్మీరా సువాలిని, స్తంభంపల్లి గ్రామంలో ఎర్రమ్మ, మంగమ్మ మృతుల కుటుంబాలను పరమర్శించి ఓదార్చారు.

# మదర్ డైరీ ఆస్తులు అమ్మడం మానుకోవాలి..

రంగారెడ్డి :నివాస్ న్యూస్ ప్రతినిధి మదర్ డైరీలో రూ.32 కోట్ల అప్పులు చెల్లించేందుకు మదర్ డైరీ ఆస్తులని అమ్మాలని చేసిన నిర్ణయం మానుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.జంగారెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మదర్ డైరీ 32 కోట్ల రూపాయల అప్పుల కొడుకు పోయిందని ఆపులు తీర్చేందుకు మదర్ డైరీ ఆస్తులను అమ్మాలని నిర్ణయించడం సరికాదు అన్నారు. మదర్ డైరీ జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించడం ఏమిటని ప్రశ్నించారు. మదర్ డైరీ ఆస్తుల నమ్మటం ద్వారా ఈ అప్పులని తీర్చాలని చెప్పని తీర్మానం పెట్టడం సరైనది కాదన్నారు. అసలు మదర్ డైరీ ఎందుకు నష్టాల్లో కొరకు పోయిందో పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రయత్నం చేయకుండా ఆశ్రుని అమ్మాలని నిర్ణయించడం సరికాదన్నారు. పాడి రైతులకు లీటర్ ధర తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ వ్యవహారంలో సమగ్ర విచారణ కమిటీ వేసి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఫార్మాసిటీ పేరుతో 20వేల ఎకరాలను ప్రభుత్వం తీసుకుందని, తాము అధికారంలోకి వస్తే ఆ భూముల్లో తిరిగి రైతులకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. పైగా అదనంగా మరో 2500 ఎకరాల భూములను గ్రీన్ ఫార్మా పేరుతో సేకరిస్తుందన్నారు. ఈ విధానం సరి కాదన్నారు.



# కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం




**నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం**

మేడ్చల్ జిల్లా: రోజు నాగారం మున్సిపాలిటీ కార్యాలయము లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని ఈ రోజు నాగారం మున్సిపాలిటీ లో ఎన్యూమరెటర్స్ తో నిర్వహించిన సమావేశంలో బిసి కమిషన్ మెంబర్ బాలాలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బిసి కమిషన్ తరపున అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలియచేసారు. సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని వెంకటరెడ్డి నగర్ కాలనీ లో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై ఉన్న అనుమానాలు వివరించి నుండి సర్వే వివరాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ ,మేడ్చల్ డి బి సి డబ్ల్యూ ఓ , మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నామ్రాజు సురేష్ ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు

# ఏపీలో గ్రూప్-2 మెయిన్ పరీక్షలు వాయిదా?



**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం జరగాల్సిన గ్రూపు-2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ పలు చోట్ల అభ్యర్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రతిభావంతు లకు అన్యాయం జరగ కుండా చూడాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. మహిళలు, స్పోర్ట్స్, మాజీ సైనికోద్యోగుల కోటాలో భర్తీ చేయాల్సిన పోస్టులకు సంబంధించి ముందుగానే రోస్టర్ పాయింట్లు నిర్ధారిం చారని... దీనివల్ల అన్ని కేటగిరీల్లోని ప్రతిభావంతు లైన జనరల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని అభ్యర్థులు ఆరోపిస్తున్నా రు. రోస్టర్‌లో లోపాలు సరిచేయాలని పలువురు అభ్యర్థులు ఆందోళనలు తీవ్రతరం చేశారు. రోస్టర్ విధానములో లోపాలు ఉన్నాయంటూ అభ్యర్థులు కొద్ది రోజులుగా చేస్తున్న విన్నపాలను పరిగణంలోకి తీసుకున్న కూటమి సర్కార్ స్పందించింది. గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకి సూచించింది. సర్కార్ మరోవైపు ఎగ్జామ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. త్వరలోనే మరో తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది.

# జీరో ఎఫ్ ఐ ఆర్ పై కేసు నమోదు 35 లక్షల స్వాహా సి ఐ శ్రీనివాసరావు సర్వీస్ నుంచి డిస్మిస్

## సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల శ్రీనివాసరావుని విధుల నుండి శాశ్వతంగా తొలగింపు




**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

35 లక్షల మోసం చేశాడని 2021లో గుంటూరు నగరంపాలెం పోలీసులకు రొంపిచర్ల మండలం సంతగుడిపాడుకి చెందిన రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు రామారావు ఫిర్యాదుతో అప్పట్లో జీరో ఎఫ్ ఐ ఆర్ పై కేసు నమోదు చేసిన నగరంపాలెం పోలీసులు. 2021 నుంచి సస్పెన్షన్ లోనే ఉన్న బత్తుల శ్రీనివాసరావు విశాఖపట్నంలో రిటైర్డ్ ఆర్మీ అధికారిని 35 లక్షలు మోసం చేసిన బత్తుల శ్రీనివాసరావు బత్తుల శ్రీనివాసరావు స్వగ్రామం ప్రకాశం జిల్లా పోతవరం

# మరికాసేపట్లో బీసీ నేతలతో సీఎం భేటీ



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

కాంగ్రెస్ బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్లో జరిగే ఈ సమావేశంలో సీఎంతో పాటు పీసీసీ అధ్యక్షులు మహేశ్కుమార్ గౌడ్, సీనియర్ బీసీ నాయకులు పాల్గొననున్నారు. కులగణన సర్వే, బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, తీర్మానం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై చర్చించనున్నారు.

# సొరంగం పైకప్పు కూలి కార్మికుల గాయాలు




**నాగర్ కర్నూల్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

ఎస్ ఎల్ బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమా దం సంభవించింది, నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగం పై కప్పు కూలడంతోఈ ప్రమాదం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఉన్న ఎడమ గట్టు కాలువ 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఉదయం 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నా రు. ఇటీవల సోరంగం పనులు ఆపి మళ్లీ తిరిగి 4 రోజులు క్రితం పనులను ప్రారంభిం చారు. పైకప్పు ఊడిపడటం తో స్వల్ప గాయాలతో కొంత మంది కార్మికులు బయటపడ్డారు. వారిని అక్కడి సిబ్బంది ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు అధికారులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరిన నీటిపారుదల శాఖ అధికారులు ఘటనపై వివరాలు ఆరా తీస్తున్నారు.

# శతగాత్రుడికి 47,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్

## సభ్యులు నరిశెట్టి ఆనంద్ రావ్



**ములుగు ఏటురు నాగారం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

ఏటూరునాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు. సునీల్ ఆర్థిక స్తోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు. అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్ రావ్ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఈ సందర్భంగా ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు. అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా, ఎండీ సులేమాన్, సర్వ సాయి, ఎండీ రియాజ్, ప్రశాంత్, చాంద్, లకావత్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుకు బాసటగా పోలీసులు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సిరిసిల్ల : అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డుకు పోలీసులు బాసటగా నిలిచారు. వైద్య ఖర్చులకోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఎస్పీ అఖిల్ మహాజన్ చేతులమీదుగా అందజేశారు. శుక్రవారం ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి సిబ్బంది తో కలసి పక్షవాతం తో బాధపడుతున్న హోం గార్డ్ రమేష్ ని పరామర్శించి వైద్య ఖర్చుల కు తోటి అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా లక్ష రూపాయలు జమచేసి రమేష్ కి అందించడం జరిగింది. ఆపదలో ఉన్న సిబ్బందికి, తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు.

# ఘనం గా స్పోర్ట్స్ డే వేడుకలు





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

పాల్వంచ లోని ఒడ్డుగూడెం లో గల శ్రీ చైతన్య పాఠశాల లో శనివారం స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కోరా శ్రీ యాదవ్,డాక్టర్ జి. లాస్య విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ యాదవ్ మాట్లాడుతూ ఆటలు అనేవి పిల్లల జీవితంలో ఒక భాగం అని ఆటలు ఖచ్చితంగా రోజులో ఒక గంట పాటు ఆడుకోవాలని దీని వలన ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని ఆటలు ఆడడం వలన శారీరక సామర్థ్యం, నైపుణ్యం పెరుగుతుంది అని ఆటల పట్ల ఉన్న ఆసక్తి ఆరోగ్యపరమైన అలవాట్లను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది అని విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించడానికి మరియు ఇతరులతో పోటీ పడడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక గొప్ప అవకాశం అంటూ వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ ఆటలు కొన్నిసార్లు ఆనందం కోసం ఆడబడతాయి మరికొన్నిసార్లు సాధన బహుమతుల కోసం ఆడతారు అని ఆటలలో గెలవడం ఓడడం పక్కన పెడితే ఆటలలో పాల్గొనడం అనేది చాలా అవసరం అని ఆటలు ఆడడం వలన మానసిక శారీరక బలం చేకూరుతుందని అన్నారు. ఆటలలో పాల్గొన్న తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు ఆటలు కూడా ఒక భాగమే ఆటలు జట్టుగా ఆడటం వలన టీంస్పిరిట్ పెరుగుతుందని ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రైమరీ ఇన్చార్జ్ ఎండి షామ్స్ ఇరామ్, పి.పి.టి.ఇంచార్జ్ జల్లారపు నదియా మరియు అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆ ముగ్గురు అధికారులను ఏపీలో రిపోర్ట్ చేయండి కేంద్ర హోంశాఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

తెలంగాణలో పనిచేస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్లో శనివారం రిపోర్ట్ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. రహదారిభద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ (1994), కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి(2011)లు ఏపీకి వెళ్లాలని ఉత్తర్వులు ఇచ్చింది. 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు ముగ్గురు ఐపీఎస్ లను ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అమానుషం

## తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు

## అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి



**వరంగల్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో రైతులు వారి తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూముల్లోకి గురువారం అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లారు. ఇవి అటవీ శాఖ భూములని, ఇందులో సాగు చేయొద్దని బూతులు తిడుతూ రైతులను తాళ్లతో కట్టేసి, బూటు కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారు. తాత ముత్తాతల నుంచి 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలిసి కూడా వచ్చి దాడి చేశారని. నిన్న జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి 150 మంది పోలీసులతో వచ్చి తమను బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దారని పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు తెలిపారు. కొండి శారద, పొదిళ్ల శ్రీను, పొదిల్లా రజిత అనే రైతులను తాళ్లతో కట్టేసి అధికారులు వారి వాహనాల్లో తీసుకువెళ్ళారు. వారి ఆచూకీ తెలిపి, గత నాలుగేండ్లుగా తమ దగ్గర దాదాపు 5లక్షల రూపాయల డబ్బులు తీసుకుంటూనే, తమ కొడుకులపై కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న అటవీ శాఖ అధికారులను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు

# శ్రీశైలం అడవుల్లో దారి తప్పిన శివ స్వాములు



**నంద్యాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

గూగుల్ మ్యాప్ ను అనుస రిస్తూ ముందుకెళ్తుంటారు. తద్వారా షార్ట్ కట్ మార్గా లను, ట్రాఫిక్ తక్కువగా ఉన్నదారులను ఎంచుకుం టారు. అయితే, కొన్నిసార్లు గూగుల్ మ్యాప్ ను అను సరిస్తూ వెళ్లిన వారు దారి తప్పి అనేక ఇబ్బందులను ఎదుర్కొని మృతి చెందిన ఘటన కూడా ఉన్నాయి. తాజాగ. గూగుల్ మ్యాప్ ను పెట్టుకొని శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములు అడవిలో తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్, నియోజక వర్గంలోని,పెంట వెల్లి గ్రామానికి చెందిన 7 గురు శివస్వాములు శుక్రవా రం ఉదయం పాదయాత్ర ద్వారా శ్రీశైలం బయలు దేరారు. వారు గూగుల్ మ్యాప్ ను అనుసరిస్తూ ముందుకు సాగారు. అయితే, వెళ్లాల్సిన దారిలో కాకుండా మరో మార్గంలో వెళ్లడంతో వారు శుక్రవారం సాయం త్రం 4:00 ప్రాంతంలోవారు దారి తప్పిపోయారు. సాయంత్రానికి దారితప్పిన విషయాన్ని గుర్తించిన శివ స్వాములు భయాందోళ నకు గురయ్యారు. దీంతో సెల్ ఫోన్ ద్వారా 100 కు ఫోన్ చేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందించి వారిని సురక్షి తంగా బయటకు తీసుకొ చ్చేందుకు అధికారులను ఆదేశించారు. రంగంలోకి దిగిన అటవీ శాఖ సిబ్బంది శివస్వాముల కోసం వెతుకు లాట ప్రారంభించారు. చివరికి శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో వారిని గుర్తించి సురక్షితంగా అటవీ ప్రాంతంలో నుంచి బయటకు తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన పోలీస్, అటవీ శాఖ అధికారుల సమయ స్ఫూర్తికి, శివ స్వాములు, స్థానికులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారు..

# హైడ్రోక్లోరైడ్ ట్యాంకర్ బోల్తా..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



డిచ్ పల్లి : హైదరాబాద్ నుంచి నాగపూర్ కు వెళ్తున్న హెచ్సీఎల్ ( హైడ్రోక్లోరైడ్) ట్యాంకర్ డిచ్ పల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 నాగపూర్ గేట్ చౌరస్తా వద్ద బోల్తాపడింది. ఈ ప్రమాదం లో ట్యాంకర్ డ్రైవర్ కు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద వశాత్తూ జరిగిన ఈ ప్రమాదం తో హైదరాబాద్, చుట్టుపక్కల నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చే వాహనాలు నిలిచిపోవడంతో డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్, ఎస్ హెచ్ ఓ మోహమ్మద్ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను మల్లింపు సిఎంసి వైపు నుండి నడిపల్లి మీదుగా నిజామాబాద్ కు మళ్లించారు. బోల్తా పడిన ట్యాంకర్ సమీపానికి ఎవరిని వెళ్లకుండా పోలీసులు, తాహసిల్దార్ ప్రభాకర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## డబ్బా పాలు తాగి వికటించిన ఇద్దరు నాలుగు నెలల కవల పిల్లలు మృతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో దారుణం. డబ్బా పాలు తగి వికటించి ఇద్దరు నాలుగు నెలల కవల పిల్లలు మృతి. మర్రి లాస్య శ్రీ,అశోక్ దంపతులకు రెండవ సంతానంలో కవల పిల్లలుగా పాప,బాబు జననం. సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

## మంచిర్యాల జిల్లా లో 2 బైకులు, కారు ఢీ కొని ఒకరు మృతి



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

హాజీపూర్ మండలం గుడిపేట వద్ద కారు రెండు బైకులు ఢీ కొని ఒకరు మృతి లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆర్ట్ మరియు మ్యూజిక్ టీచర్ గా పని చేస్తున్న శివ ప్రియ మృతి.

## చికెన్,ఎగ్, కర్రీలతో ఫ్రీ భోజనం

## తినడానికి బారులు తీరిన జనాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

చికెన్ గుడ్లు తింటే బర్డ్ ఫ్లూ వ్యాధి రాదని ప్రజల్లో భయం పోగొట్టేందుకే హైదరాబాద్ ఉప్పల్ లోని వివిధ ప్రాంతాల్లో చికెన్, ఎగ్, ఫ్రీ మేళా నిర్వహిం చారు.ప్రస్తుతం ట్రెండింగ్?లో ఉన్న పదం బర్డ్?ఫ్లూ. బర్డ్?ఫ్లూ ఎఫెక్ట్? చికెన్?, గుడ్ల వ్యాపారంపై పడింది. ఈ వ్యాధి విజృంభిస్తున్న సమయంలో చికెన్?, గుడ్లు తినకూడదనే వదంతులు అనేకం వినిపించాయి. సోషల్? మీడియా ఎక్కువగా బర్డ్?ఫ్లూపై ఎక్కువ ప్రచారం చేసి ఇవి తినకూడదని తప్పుడు ప్రచారం చేశారు. బాగా ఉడికించి తినే చికెన్?, గుడ్లులలో బర్డ్? ఫ్లూ వైరస్? చనిపోతుందని.. ఇలాంట ప్పుడు వాటిని తినవచ్చని వైద్య నిపుణులు, అధికారు లు అవగాహన కల్పించిన జనాలు మాటలు వినిపించుకోవడం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో పౌల్ట్రీ రంగం దారుణంగా పతనం అయింది. చికెన్?, గుడ్లు రేట్లు తగ్గినా, అమ్మకాలు మాత్రం భారీగా తగ్గిపోయాయి. కానీ మళ్లీ చికెన్?, గుడ్లు రేట్లు పెరుగుతూ వస్తున్నాయి. ఇది శుభపరిణామం. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బర్డ్?ఫ్లూ వ్యాప్తి ఉదంతాలపై ఎప్పటికప్పుడు ప్రచారం చేసింది. ఇప్పుడు అదే తరహాలో మళ్లీ ఎక్కువ మొత్తంలో ప్రజలు చికెన్?, కోడిగుడ్లను కొనేలా ప్రోత్సహించడానికి ఓ మేళాను నిర్వహించింది. ఈక్రమంలో చికెన్ తింటే బర్డ్? ఫ్లూ రాదనే భయాన్ని పోగొట్టేందుకు పౌల్ట్రీ బ్రీడర్స్ కో–ఆర్డినేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జంట



నగరాల్లో శుక్రవారం చికెన్, ఎగ్, ఫ్రీ భోజనం మేళాలు నిర్వహించారు. చికెన్ స్నాక్స్, కోడిగుడ్లను పలు ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేశారు. చికెన్ తినడం వల్ల ఎలాంటి హాని లేదంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతో ప్రజలు ఫ్రీ చికెన్ భోజనం కోసం బారులు తీరారు. గంటల కొద్దీ లైన్లో నిలబడి చికెన్ చికెన్,ఎగ్ భోజనం చేశారు. అక్కడ కాస్త తోపులాట జరిగింది. ప్రజల్లో బర్డ్?ఫ్లూ వల్ల ఎలాంటి భయం లేదని చెప్పేందుకే ఈ మేళాలు నిర్వహించినట్లు చికెన్ షాపుల నిర్వాహకులు అధికారులు చెప్పారు.

## ఏనిమిదవ తరగతి చదువుతున్న నాలుగు అంతస్తుల బిల్డింగ్ దూకివిద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

ఉప్పల్ పిఎస్ పరిధి న్యూ భరత్ నగర్ సాగర్ గ్రామర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సంగారెడ్డి స్కూలు నాలుగు అంతస్తుల బిల్డింగ్ టెర్రర్ నుండి దూకి ఆత్మహత్య. బిల్డింగ్ పై నుండి విద్యార్థి పడటంతో స్థానికంగా ఉండే ప్రైవేట్ హాస్పిటల్ కి తరలింపు, అప్పటికే విద్యార్థిని మరణించినట్లు తెలిపిన వైద్యులు. హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించిన స్కూల్ యాజమాన్యం. విద్యార్థి సంగారెడ్డి, బోడుప్పల్ ద్వారకానగర్ కి చెందిన వ్యక్తి తండ్రి పేరు ధర్మారెడ్డి విద్యార్థి సంగారెడ్డి మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు, దర్యాప్తు చేస్తున్నారు. పనిచేయని సీసీటీవీ కెమెరా, పలు అనుమానాలకు దారి. బొడుప్పల్, ద్వారాకపురి కాలనీలో ఉండే ధర్మారెడ్డి సంగీత దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. పెద్ద కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. రెండో కుమారుడు సంగారెడ్డి సాగర్ గ్రామర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాను. పిటి సార్ ఆంజనేయులు వేధింపుల కారణంగానే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది.



## డేటా ఇంజినీరింగ్ 3 నెలలు ఉచిత శిక్షణ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

టాస్క్, శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో డేటా ఇంజినీరింగ్లో 90 రోజుల పాటు ఉచిత శిక్షణ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉంటుందని పేర్కొన్న మంత్రి శ్రీధర్ బాబు అర్హులు 2021 నుంచి 2024 మధ్యలో బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ పూర్తి చేసిన వారు దరఖాస్తు చివరి తేది మార్చి 1 కోర్సు పూర్తి చేసుకున్న తదుపరి నియామకాలు కల్పిస్తామని తెలిపిన మంత్రి

## ప్రభుత్వ అధికారులే బీఆర్ఎస్ పార్టీ కోవర్టులుగా పనిచేస్తున్నారు: మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

గత ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనిచేసిన అధికారులు ఇప్పుడు కూడా అవే స్థానాల్లో ఉన్నారు.వారు బీఆర్ఎస్ పార్టీకి కోవర్టులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కీ గౌడ్

## పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి: ఐ టి డి ఎ డిడి మణెమ్మ

## గిరిజన విద్యా అభివృదికై ప్రత్యేక కృషి

**నివాస్ న్యూస్ భద్రాద్రి**

ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 10/10పాయింట్లు సాధించేందుకు హెచ్ యం తో పాటు సంబంధిత సబ్జెక్టు టీచర్లుకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు శనివారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి 100% ఫలితాల సాధన కొరకు సబ్జెక్ట్ టీచర్లతో నిర్వహించిన రెండు రోజుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 10/10 రిజల్ట్ రావడానికి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ మాట్లాడుతూ గత సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు10వ తరగతిలో రిజల్ట్ 91% సాధించామని, ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ 10/10 రిజల్ట్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించుటకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందని,దీని ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా టీచర్లు ప్రత్యేక




బాధ్యతలు తీసుకొని స్టడీ అవర్స్ నిర్వహించాలని, సీ గ్రేడ్, డీ గ్రేడ్ వెనుకబడ్డ పిల్లలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% రిజల్ట్ సాధించి రాష్ట్రస్థాయిలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు పదవ తరగతి పరీక్షలలో 10/10 రిజల్ట్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏటీడీవో అశోక్ కుమార్ మరియు సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్10 మంది అరెస్ట్



**విజయవాడ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

విజయవాడలో యూట్యూబ్ ఛానల్‌ను అడ్డుపెట్టుకుని స్పా సెంటర్ నిర్వహిస్తున్న బిల్డింగ్‌పై మాచవరం పోలీసులు రైడ్స్ నిర్వహించారు. అయితే వీరు స్టూడియో 9 పేరుతో స్పా సెంటర్ నిర్వహిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ రైడ్స్‌లో 10 మంది మహిళలు, 13 మంది విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. అయితే ప్రధాన నిందితుడు భార్గవ్ అని, అతడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

## ఆయిల్ ఫెడ్ డీఓ సస్పెండ్..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట డివిజనల్ అధికారి బాలకృష్ణ ను సస్పెండ్ చేస్తూ తెలంగాణ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమైక్య లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో రూ.80 వేల ఆయిల్ ఫాం మొక్కలను అనుమతి లేకుండా ధ్వంసం చేసిన ఘటనపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ ధృవీకరించారు.

## ఈ కొత్త విధానం భారతదేశంలోని విద్యుత్ వాహన (ఈ వి) పరిశ్రమకు భారీ మార్పును తీసుకురానుంది



**ఢిల్లీ ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

దిగుమతి సుంకాన్ని 110% నుండి 15% వరకు తగ్గించడం వల్ల అంతర్జాతీయ ఈ.వి తయారీదారులకు భారత మార్కెట్‌లోకి ప్రవేశించడం సులభమవుతుంది.

## అసెంబ్లీకి హాజరుకానున్న వైసీపీ అధినేత మాజీ సీఎం



**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

అసెంబ్లి కి హాజరు కానున్న వైసిపి అధినేత మాజీ సిఎం జగన్ జగన్ తో పాటు అసెంబ్లీకి హాజరు కానున్న వైసిపి ఎమ్మెల్యేలు మొదటి రోజు గవర్నర్ ప్రసంగం రోజున అసెంబ్లీకి జగన్ అసెంబ్లీకి గైర్హాజరు అయితే జగన్ పై వేటు వేస్తారని ఇప్పటికే ప్రచారంసభకు ఒక రోజు హాజరు అయ్యేలా ప్రణాళిక తో వైసిపి..

## రేపు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ లక్షన్నరకు పైగా అప్లికేషన్లు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 22 ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలి విధ్యార్థులకు ఆల్ ది బెస్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదు నుంచి 9వ తరగతిలో ప్రవేశాల కోసం రేపు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం మొత్తం 1,67,708 అప్లికేషన్లు వచ్చాయి. 643 ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 51,968 సీట్లు ఉండగా, ఇందులో కేవలం ఐదో తరగతిలో అడ్మిషన్ల కోసమే 88,824 అప్లికేషన్లు, 6వ తరగతి ఎంట్రన్స్ కోసం 32,672 అప్లికేషన్లు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అప్లికేషన్ పెట్టుకున్న విద్యార్థులంతా తప్పనిసరిగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని గురుకులాలకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని నాణ్యమైన



విద్య తో పాటు మెస్ ఛార్జీలు పెంచిందని పేర్కొన్నారు.రేపు జరిగే గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విధ్యార్థులంతా ప్రశాంతత వాతావరణం లో రాయాలని అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీ ఫోన్



**నాగర్ కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై ఆరా తీసిన ప్రధాని జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోడీకి వివరించిన సీఎం రేవంత్ రెడ్డి సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపిన సీఎం సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి వివరించిన సీఎం సహాయక చర్యల కోసం వెంటనే ఎన్ డి ఆర్ ఎఫ్ టీంను పంపిస్తామని సీఎంకు చెప్పిన ప్రధాని మోడీ పూర్తి స్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ.

# టాటా ఏసీ బోల్తా ఒకరు మృతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భువనగిరి : హైద్రాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై వాల్ బిల్లలు తీసుకెళుతున్న కారు బొల్తాపడి ఒకరూ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం జోడిమెట్లా నుంచి రాయిగిరికి సిమెంట్ బిల్లలు లోడు తీసుకెళ్తుడంగా భువనగిరి పట్టణంలోని టీచర్స్ కాలని వద్ద మధ్యన ఉన్న డీవైడర్ పైకి వెళ్లడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కాగా మొత్తం నాలుగురు ప్రయాణం చేస్తున్న నేపథ్యంలో ఒక బిహార్‌కు చెందిన కులి ముఖేష్‌కు తీవ్ర గాయాలు అయ్యి మృతి చెందాగా సుకేష్‌కు, తీవ్రగాయాలు మరో ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. వైద్య కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరళించారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాపు చేస్తున్నట్లు ముఖేక్ మృతదేహానికి పోస్టుమాటం నిమిత్తం బందువులకు అప్పగించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# జీవీఎంసీ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించాలి ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు






**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**

మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)లో అంకితభావంతో విశ్లిష్టమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి"ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీఎంఇఏ)"కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించాలి ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ(ఏపీజేఏసీ)"చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు,మహా విశాఖ నగరం నడిబొడ్డున ఉన్న జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లును,జీవీఎంసీ ఉద్యోగులను,అసోసియేషన్ రాష్ట్ర నాయకులను అకారణంగా నిందించి..కించపరిచేలా వ్యవహరించిన అసోసియేషన్ జీవీఎంసీ ప్రధాన కార్యదర్శి బిర్లాంగి శంకర్ ను తొలగించిన కారణంగా ఏర్పడిన ప్రధాన కార్యదర్శి పదవి నియామకానికి ఏపీఎంఇఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలరాజు,జీఇఎంఎన్ అధ్యక్షులు అప్పలనాయుడు,అసోసియేషన్ జీవీఎంసీ శాఖ అసోసియేట్ అధ్యక్షులు వి సన్యాసిరావులతో ఏర్పడిన త్రిసభ్య కమిటీ జరిపిన ఎంపిక కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరైన జీవీఎంసీ ఉద్యోగులు,ఈసీ సభ్యులతో పాటు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ముద్దాడ రవి,కార్యదర్శి రాజేష్ ల సమక్షంలో ప్రజాస్వామ్య రీతిలో ఉత్తమ క్రమశిక్షణతో కూడిన విదంగా జీవీఎంసీ ఇంచార్జ్ క్రీడా సంచాలకులుగా వ్యవహరిస్తున్న జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ అప్పలరాజును అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా త్రిసభ్య కమిటీ సభ్యులు,జీవీఎంసీ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర నాయకుల అండదండలతో,నా సీనియర్లు సూచనలు సలహాలు తీసుకుని నాకు అప్పగించిన భాద్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ..ఉద్యోగుల సంక్షేమానికి రాజీలేని పోరాటాలకు సైతం సిద్దంగా ఉంటూ.ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుతూ..ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మనస్పూర్తిగా ప్రమాణం చేస్తున్నానని ఉద్యోగుల హర్షధ్వానాల మధ్య వినమ్రపూర్వకంగా తెలియజేశారు,అంతేకాకుండా నాయొక్క ఈ నియామకానికి కారణభూతులైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు,నా సహచర జీవీఎంసీ ఉద్యోగులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలను తెలియజేస్తూ..అతి త్వరలోనే అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు,జీవీఎంసీ ఉద్యోగుల సమక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందని ఉద్యోగులు కేరింతలు నడుమ సగౌరవంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు, సభ్యులు, జీవీఎంసీ ప్రతినిధులు,మహిళా సభ్యులు,ఈసీ సభ్యులు, మజ్దూర్లు,డ్రైవర్లు,పీహెచ్ వర్కర్లు,పీహెచ్ మేస్త్రిలు,శానిటరీ ఇన్స్పెక్టర్లు,ట్యాక్స్ కలెక్టర్లు,జీవీఎంసీ మినీ స్టీరియల్ సిబ్బంది,తదితరులు వందలాదిమంది పాల్గొన్నారు,ముందుగా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అప్పలరాజును అసోసియేషన్ ప్రతినిధులు దుశ్శాలువ జ్ఞాపిక గజమాలలతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి ముద్దాడ రవి అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి అందరి నోటిని తీపి చేశారు.

# పైపులైను లీకులు వలన వినియోగదారులకు చేరవలసిన మంచినీరు నేలపాలు

**కథనాన్ని ప్రచురించిన గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం - కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న రెండు వార్డులోనూ జెట్ స్పీడ్ లో సమస్యను పరిష్కరించిన త్రాగునీటి విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు**

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 22**



వాహనాలు రాకపోకల వలన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా మంచినీరు ప్రవహించే పైపులైన్ వాహనాలు ఒత్తిడికి ఎయిర్ క్రాక ఏర్పడింది ఫలితంగా పంపు చేస్తున్న ప్రతిసారి స్టేషన్ పరిసర ప్రాంగణంలోకి త్రాగునీరు ప్రవహించింది- నాగేశ్వరరావు పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జివిఎంసి 63వ వార్డు మరియు 40 వ వార్డులో పైప్ లైన్లు మరమ్మత్తులు కారణంగా త్రాగునీరు వృథాగా నేలపాలు కావడం ప్రజలు అసహనం వ్యక్తుపరుస్తున్న విషయం శుక్రవారం ప్రజా ఫోకస్ దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ప్రచురించిన గంటల వ్యవధిలోనే కథనంపై స్పందించిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ 63 వ వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్న ఆదేశాల మేరకు త్రాగినీటి విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు పర్యవేక్షణ లో పైపులైన్ మరమ్మత్తులు విభాగం ఇన్చార్జ్ విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ 63వ వార్డ్ జయేంద్ర కాలనీ పరిసర ప్రాంగణంలో ఉన్న పైప్ లైన్ పనులు మరమ్మత్తులు చేయించారు .అనంతరం జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కార్యాలయంలో మీ సేవకుడిగా ఉంటున్నానని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే కార్యాలయంలో తెలియపరచాలని ఆయన కోరారు. కొండవాలు ప్రాంతం కావడం వలన వచ్చే వేసవి తాపానికి ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా ముందుగానే సంసిద్ధమవుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ప్రజా సౌకర్యమే మా అజెండా అని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం జీవీఎంసీ 40 వార్డ్ ప్రధాన మార్గంలో శనివారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పైపులైన్ పనులు జెట్ స్పీడ్ లో మరమ్మత్తులు చేయడం జరిగిందని పైపులైన్ మరమ్మత్తులు ఇంచార్జ్ విజయ్ తెలిపారు అనంతరం త్రాగునీటి విభాగం ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పైపులైను వాహనాలు రాకపోకల వలన కిందనున్న పైపు ఒత్తిడి వలన ఎయిర్ క్రాక్ అయ్యిందని ఫలితంగా పంపింగ్ చేస్తున్న ప్రతిసారి మల్కాపురం పోలీస్ స్టేషన్ వాహనాలు నిలుపుదల అయ్యే పరిసర ప్రాంగణంలోకి త్రాగునీరు ప్రవహించడం జరిగిందని ఇకపై ఆ సమస్యకు స్వస్థ పలుకుతూ మరమ్మత్తులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు వార్డులో నిరంతరం నీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ చేపడుతున్నామని వచ్చే వేసవి తాపానికి కూడా నీరు నిలువలు ఉండేవిధంగా ప్రణాళిక చేపడుతున్నామని ఆయన అన్నారు. హిందుస్థాన్ షిప్ యార్డ్ కి వెళ్లే ప్రధాన పైప్ లైన్ మరమ్మత్తు కావడం వల్ల బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన ప్రధాన గేడ్డ దగ్గర ధారాళంగా త్రాగనీరు వృధాగా పోతుంది ఈ సమస్య కూడా పరిగణంలోకి తీసుకొని అతి త్వరలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల వరకు తీసుకెళ్లే క్రమంలో పత్రిక లో ప్రచురించిన కథనానికి అధికారుల స్పందన అభినందనించదగ్గ విషయం. కూటమి సర్కార్ పనితీరు ప్రజా మెప్పుకోసమేనని మరోసారి దిశా నిర్దేశకమైంది. కథనం ప్రచురించిన పత్రికకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# కృష్ణా నదిపై కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న లిఫ్ట్ అండ్ బ్యరేజ్ ఎత్తిపోతల పథకం ఆపాలి

## రాబోవు కాలంలో జూరాలకు నీళ్లు వచ్చే అవకాశం లేదు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



నారాయణపేట జిల్లా.మక్తల్ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే కుట్ర చేస్తున్నారు రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు మక్తల్ నియోజకవర్గంలో కృష్ణా నదిపై పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా మూడు టీఎంసీల నీటిని తీసుకెళ్లడానికి లిఫ్ట్ కం బ్యరేజ్ నిర్మిస్తుంటే మన కృష్ణ నీటిని తరలించే ప్రయత్నం చేస్తుంటే అధికారంలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు ఎందుకు ఈ లిప్ట కం బ్యారేజ్ లపై మాట్లాడడం లేదని వారు అన్నారు.గూడూరు దగ్గర ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో కర్ణాటక ప్రభుత్వం దాదాపుగా 3 లేదా 4 టీఎంసీల నీళ్లను నీటి నిల్వ ఉండేందుకు గూడూరు దగ్గర అక్రమంగా నిర్మాణం పూర్తి చేశారు రైల్వే భోగిల కర్మాగారం ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు అందుకు అనుకూలంగా బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేసి ఆ నీటిని వాడుకుంటున్నారు అదేవిధంగా రాయచూరు జిల్లా గంజిపల్లి దగ్గర కృష్ణా నదిపై మరో ఆనకట్ట నిర్మాణం చేసి 24 గ్రామాలకు తాగునీరు సాగునీరు అందించేందుకు కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేసింది అక్రమంగా సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తా ఉంటే దీనిపై ఎందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడలేకపోతుందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు రాబోవు కాలంలో జూరాల ప్రాజెక్టుకు ఈ విధంగా అక్రమ నిర్మాణాలను ప్రాజెక్టులు నిర్మిస్తే తెలంగాణలో ఉన్న నారాయణపేట జిల్లా పూర్తిగా అడుగంటు పోయే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు ఇప్పటికే నీళ్లు లేక రెండు పంటలు వేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు కృష్ణా నదిపై బ్రిడ్జి కం బ్యారేజీలు నిర్మిస్తా ఉంటే ఎందుకు రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కర్ణాటక ప్రభుత్వం ప్రతి సంవత్సరం కృష్ణానదిపై ఎక్కడో ఒక దగ్గర అక్రమంగా నీటిని తరలించాలని చూస్తుంటే తెలంగాణ ప్రాంతంలో ఉన్న రాజకీయ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని వారు అన్నారు రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు మక్తల్ ప్రాంతంపై దృష్టి సాధించి ఒకసారి ఆలోచించి అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోవాలని వారు అన్నారు

# అస్తవ్యస్తంగా విద్యుత్ లైన్ లు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అశ్వారావుపేట : ఉతికిన బట్టలు ఆరేస్తున్న క్రమంలో ఇంటిపై గా వెళ్ళిన విద్యుత్ లైన్ తగలడంతో మండలంలోని ఊట్లపల్లి కి చెందిన కేతా లక్ష్మి విజయ్ ల కూతురు లాస్య( 13) గత ఆదివారం విద్యుత్ షాక్ కు గురై హైద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.దీంతో ఒక్కసారిగా ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అస్తవ్యస్తంగా ఆవరించి ఉన్న విద్యుత్ లైన్ లతో అభంశుభం తెలియని పసిపాప మృతి పెద్ద చర్చకు దారి తీసింది.దీంతో స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విద్యుత్ లైన్ మార్చాలని ఆదేశించడంతో అప్రమత్తం అయిన విద్యుత్ సిబ్బంది ఆఘమేఘాల పై లైన్ మార్చారు. అయితే పోయిన ప్రాణం తిరిగి వస్తుందా? విద్యుత్ ఇలా అస్తవ్యస్తంగా ఉండటం ఈ ఒక్క గ్రామంలోనే కాదు అంతటా ఇలానే ఉంది.మరి దీనికి పరిష్కారం ఏమిటి? గత ఇరవై పండ్లలో వచ్చిన ఘననీయమైన సామాజిక మార్పులో భాగంగా పల్లెలు సైతం నానాటికి పట్టణీకరణ చెందడంతో విద్యుత్ లైన్ క్రింద గృహ నిర్మాణాలు రూపొందాయి.లైన్ ముందా? ఇళ్ళు ముందా అంటే విత్తు ముందా చెట్టు ముందా అనే తాత్విక ప్రశ్న తలెత్తుతుంది. ఏది ఏమైనా విద్యుత్ కారణంగా మనుషులు బలి కావడం బాధాకరం. ఈ విషయం అయి ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ విభాగం ఏడీఈ వెంకటరత్నం ను నవతెలంగాణ వివరణ కోరగా అనేక విషయాలు వెళ్ళండి ఉంచారు. ఎన్పీడీసీఎల్ పాల్వంచ డివిజన్ లోని అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలో అశ్వారావుపేట,దమ్మపేట మండలాలు ఉన్నాయి.ఈ రెండు మండలాల పరిధిలో దమ్మపేట,వినాయక పురం,అశ్వారావుపేట,గండుగులపల్లి సెక్షన్ లలో 48 గ్రామాలు ఉన్నాయి. ఈ మొత్తం గ్రామాల్లో 300 పైగా గృహాలు పైన విద్యుత్ లైన్ లు విస్తరించి ఉన్నాయి.ఎపుడో ఏర్పాటు చేసిన ఈ లైన్ శిథిలావస్థకు చేరి 300 పైగా పాత పోల్స్ తో ఏర్పాటు అయ్యాయి.ఈ గృహాలు పైన ఉన్న లైన్ లు మార్చాలంటే 8 మీటర్ల పోల్స్ 400,9.1 మీటర్ల పోల్స్ 200,11 మీటర్లు పోల్స్ 20 అవసరం ఉంటుంది.అంటే సుమారు గా 650 పోల్స్ తో విద్యుత్ లైన్ మార్చాల్సి ఉంటుంది. ఇటీవలనే విద్యుత్ శాఖ ఈ వివరాలను సేకరించింది.సబ్ డివిజన్ నుండి మేము ప్రతిపాదన పంపాము అని ఏడీఈ వెంకట రత్నం తెలిపారు. ప్రస్తుతం మృతి చెందిన పాప కు సైతం శాఖ పురం అయిన ఆర్థిక పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.

# లింగాల రహదారిపై పల్టీ కొట్టిన కారు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం "పస్రా, టూ లింగాల" గుండాల రహదారి ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు పోయకుండా కంకర పూసి కాంట్రాక్టర్ గత సంవత్సరం నుండి వదిలేశారు. ఆ రోడ్డు రాళ్ల తేలి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికీ 10 నుండి 20 కార్లు పల్టీలు కొట్టాయి. చాలామంది ప్రమాదంలో కాళ్లు చేతులు విరగొట్టుకున్నారు. అంగవైకల్యం గా మారారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఖమ్మం నుండి మేడారం వెళ్తున్న కారు రోడ్డు ప్రమాదంగా మారడంతో పల్టీలు కొట్టి లోయలో పడింది. అదృష్టమో దురదృష్టమో ఎవరికి ప్రాణ హాని జరగలేదు. లింగాల టు కొడిశల మధ్యలో ఆరు కిలోమీటర్లు తారు వేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అధికారుల అండతో ఎంతోమంది ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఈ విషయం వివిధ మాధ్యమాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా తెలియజేసినప్పటికీ, ప్రభుత్వం కానీ, సంబంధిత ప్రభుత్వ అధికారులు కానీ ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆదివాసీ గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. మరి ఎవరైనా రోడ్డు ప్రమాదంలో

చస్తే తప్ప అప్పటివరకు ఈ రోడ్డును పట్టించుకోరేమో ? ప్రయాణికులు, స్థానిక ఆదివాసి నాయకులు ఆదివాసి గిరిజనులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు కోడి సెల్ నుంచి లింగాల వరకు ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు పోసి నా ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నారు.

# పాక్ జైలు నుంచి 22 మంది భారతీయ మత్స్యకారులు విడుదల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



హైదరాబాద్ : పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఈరోజు ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది. ఈ సందర్భంగా భారత్-పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ చైర్మన్ ఫైజల్ ఈది ఒక అభ్యర్థన చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు.

# రైతుల నీటి కాలువ ఆక్రమణలు తొలగింపులు – సిపిఎం పోరాటంతో స్పందించిన తాసిల్దారు

బంగారుపాలెం(చిత్తూరు) నివాస్ న్యూస్ ప్రతినిధి .బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లి పంచాయితీ ఆరు గ్రామాలకు సంబంధించిన రైతుల కాలువను నీరు పారకుండా గత 15 సంవత్సరాలుగా ఆక్రమించుకొని కాలవను పూడ్చి వేయడం జరిగింది. కాలవ పూడిక తీసి ఆక్రమణదారుల నుంచి రైతులకు రక్షణ కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో పలు దపాలుగా ఆందోళన చేయగా రెవెన్యూ అధికారులు స్పందించి తాసిల్దార్ పోలీసుల సహకారంతో కాలువ పూడికతీత చేశారు. ఈ సందర్భంగా అధికారులతోనూ రైతులతో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మండల కార్యదర్శి బంగారు మురళి, జిల్లా నాయకులు ఓబుల్ రాజు మాట్లాడుతూ తాసిల్దార్ రైతులకు న్యాయం చేయాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు సహకారంతో పని ప్రారంభించడం మంచి పరిణామం అని చొరవ చూపిన తాసిల్దార్ కు సిపిఎం తరపున ధన్యవాదాలు తెలియజేస్తామని తెలిపారు. రైతులు అనేక రకాలుగా పోరాటాలు చేసి అలసిపోయారని ఇంకా మన వల్ల కాదని వదిలేయడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య తెలిసిన వెంటనే సిపిఎం రైతులకు అండగా నిలబడి జిల్లా కలెక్టర్ నుంచి తహసిల్దార్ వరకు అన్ని రకాలుగా ప్రయత్నం చేయడంతో అధికారులు రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు. అయినప్పటికీ కొంతమంది ఆక్రమణ దారులు అడ్డుకునే ప్రయత్నం చేసిన అధికారులు లెక్క చేయకుండా పని కొనసాగించడం మంచి పరిణామం అన్నారు. రైతులందరూ కూడా ఐక్యంగా ఉండి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం కాలవ ఇరువైపుల ఆక్రమణకు గురైందని ఉన్న కాలవైన నీరు ప్రవహించే లాగా



అందరూ సహకరించాలని కోరారు. కాలవలో నీరు ప్రవహిస్తే ఇరువైపులా పొలాలకు , బోర్లు కు భూగర్భ జలాలు పెరిగే సౌకర్యం ఉంటుందని రైతులు దీనిని ఆలోచించాలని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు ఆక్రమణలకు పూనుకోకుండా అందరికీ ఉపయోగపడే పద్ధతిలో అందరూ సహకరించాలని తెలిపారు. కాలవ ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు అక్కడక్కడ సూచిక బోర్లు ఏర్పాటు చేయాలని సిపిఎం కోరుతున్నది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం, ఆరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యేకు ఆటో కార్మికుల వినతి

విజయనగరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆటో కార్మికులంతా కలిసి ఎమ్మెల్యేకు వినతి చేశారు. " విగరం కార్పొరేషన్ పరిధిలో 1997 సంవత్సరం నుండి ఆటో యూనియన్ ఏర్పడింది. అనేక సార్లు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని యూనియన్ పద్ధతిలో అనేక ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకులు, కలెక్టరేటు ఎదుట మున్సిపల్ ఆఫీసు ఎదుట, ఆర్.టి.ఓ. ఆఫీసు ఎదుట పోరాటాలు చేస్తే ఎట్టకేలకు 2007లో ఆర్.టి.ఓ. మున్సిపల్ కమిషనర్ పోలీసు అధికారులు ఉమ్మడిగా సర్వేజరిపి, పార్కింగ్ స్థలాలను కేటాయించారు. అప్పటి నుండి క్రమశిక్షణగా సీరియల్ పద్ధతిలో ఈరోజు వరకు నడుచుకుంటున్నాం. గత రెండు నెలల నుండి ట్రాఫిక్ పోలీసు వారు మీకు ఎక్కడ కూడా ఆటో స్టాండులు అనేవి లేవు, ఆటో స్టాండులు కేటాయించే అధికారం ఎవ్వరికీ లేదని ప్రతిరోజు నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారు. మా పై అధికారులు కాన్వన్ వచ్చినప్పుడు ట్రాఫిక్ ఎక్కువగా ఉందని పదేపదే మాతో వాదిస్తున్నారు. అందుకే ఆటోలు



స్టాండులలో పెట్టవద్దని అంటున్నారు. ఆటోస్టాండులు వలన ట్రాఫిక్ అంతరాయం లేదని చెప్పినప్పటికి ట్రాఫిక్ పోలీసు వారు ఒప్పుకోవడం లేదు. ఆర్.టి.సి. కాంప్లెక్స్లో ప్రయాణీకులు రద్దీగా ఉంటారు. ఆటోలలో వచ్చిన వారు, బైకె వచ్చిన వారు, కార్లులలో వచ్చిన వారు అందరూ అక్కడికి చేరుకోవడం వలన ప్రతినిత్యం ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ కంట్రోల్ ఖచ్చితంగా చేస్తే ఎవరికి అంతరాయం ఉండదని తెలియజేస్తున్నాం. అదే విధంగా ఆటోస్టాండులలో ఆటోలను తొలగించడం చలన షాపుల యాజమానులు అనుకూలంగా ఉంటుంది. కావున తమరు పై విషయాన్ని పరిశీలించి ఆటోస్టాండులను యదావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోగలరు " అని విజయనగరం ఎమ్మెల్యేను కలిసిన ఆటో కార్మికులు కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో విజయదుర్గా ఆటో వర్కర్లు యూనియన్ అధ్యక్షులు రెడ్డి నారాయణరావు, అప్పలరాజు, సన్యాసిరావు,ధర్మారావు,రాము వందల సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో పరీక్ష ఫలితాలు వెంటనే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

క్యాంపస్:నివాస్ న్యూస్ ప్రతినిధి .శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సెమిస్టర్ ఫలితాల విడుదలలో జాప్యం చేయడం విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తుందని ఎస్ఎఫ్ఐ నేతలు వాపోయారు. ఎస్వీయూ ఇంచార్జీ విసి ఆచార్య సిహెచ్.అప్పారావుకి ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర, వినోద్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిగ్రీ, పిజి 1,2,3 సెమిస్టర్ల ఫలితాలు త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీజీ సెకండియర్ చదువుతున్న విద్యార్థులు రెండవ సెమిస్టర్ రాసి దాదాపుగా ఏడు నెలలకు కావస్తున్న ఇప్పటికీ ఫలితాలు విడుదల చేయలేదని విమర్శించారు. దీనివల్ల రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల కాకపోవడంతో మిగతా 3, 4 సెమిస్టర్ ఫలితాలు ఎప్పటికీ విడుదల అవుతాయనే ఆందోళన విద్యార్థుల్లో నెలకొందని అన్నారు. ఫలితాలు వచ్చినా రివాల్యుయేషన్ పరీక్ష ఫలితాలు కూడా దాదాపుగా సంవత్సరం కాలం పూర్తయిన విడుదల చేయకపోవడం దారుణమన్నారు. పరీక్షా ఫలితాలు వెలుబడిన వెంటనే ఒక వారం రోజుల్లో రివాల్యుయేషన్ కి విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటారని అప్పటినుంచి రెండు వారాల్లోకి లేదా నెల రోజులకు వేసిన ఫలితాలను విద్యార్థులకు అందేలాగా కృషి చేయాలని కోరారు మారిన రెండు వారాలు నెల రోజుల్లో లోపల ఫలితాలు విడుదల చేయాలని కోరారు. అలా చేయకుండా చేయడం వలన విద్యార్థులకు విద్యా వ్యవస్థ పైన ఎస్వి యూనివర్సిటీ పరీక్ష ఫలితాల పైన రివాల్యుయేషన్ ఫలితాలను పూర్తి నమ్మకం పోతుందని విమర్శించారు. అంతేకాకుండా ఫలితాలు జాప్యం వల్ల ఉన్నత విద్య పీజీ ఇతర కోర్సుల అడ్మిషన్లులో అవసరమైన ఫలితాలు లేకపోవడం



వల్ల విద్యార్థులు మంచి అవకాశాలు కోల్పోతారన్నారు. ఫలితాల కోసం నిరీక్షణ అనిశ్చిత వల్ల విద్యార్థులు మానసికంగా ఒత్తిడిగా గురవుతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమబద్ధంగా పరీక్షలు, వాటి ఫలితాలు విడుదల తేదీలు ప్రకటించి వాటిని కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రతి సెమిస్టర్ ఫలితాలు నెల రోజుల లోపు విడుదల చేసేలా ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, సాయి, జగదీష్, సాయి సతీష్, హాసిని లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి : సిఐ రామాంజులు

మంత్రాలయం (కర్నూలు) నివాస్ న్యూస్ ప్రతినిధి .సైబర్ నేరాల పై ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సిఐ రామాం జులు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు ఈవ్ టీజింగ్ లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఇక అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కి ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు. అనధికారికంగా వచ్చిన లింక్ లను క్లిక్



చేయవద్దని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, రుణాలు మంజూరు చేస్తామని, కెవైసి అప్డేట్ అంటూ, స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాలని, తక్కువ ధరకు విలువైన వస్తువులు వస్తాయని వంటి ఇతర ప్రలోభాలకు గురి చేస్తున్నారని అలాంటి ఆన్లైన్ మోసాలకు మోసపోవద్దని తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్ వచ్చినా ? లేదా మోస పోయినా గంట లోపు 1930 కు వెంటనే ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మోస పోయిన డబ్బును తిరిగి పొందేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. ఈ మద్య కాలంలో ప్రధానంగా యువత ఎక్కువగా మోస పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

# ఒకే ఏడాది ఇన్ని ఎలా సాధ్యం అమ్మడు..!



మెయిన్ లీడ్ హీరోయిన్గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల క్రితం వచ్చిన 'భలే మంచి రోజు' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వామికా గబ్బీ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా గుర్తుండి ఉండదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తుంది. కెరీర్ ఆరంభంలో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా గబ్బీ ప్రస్తుతం బాలీవుడ్లో టాప్ స్టార్ హీరోయిన్గా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్గా వామికా గబ్బీ ఇటీవలే బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్గా నటించినప్పటికీ మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మెయిన్ లీడ్ హీరోయిన్గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. అందుకే ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. గత ఏడాది ఈమె నటించిన సినిమాలు బేబీ జాన్ తప్ప మరేది విడుదల కాలేదు. అందుకే ఈమధ్య కాలంలో వచ్చిన ప్రతి ఆఫర్కి ఓకే చెప్పింది. దాంతో ఈమె చేతిలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది సినిమాలు ఉన్నాయి. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. %కూశ్రీంశీ =ముఒ% - 4.5 లక్షల గౌను 82 వేలకే అంటే ఎగబడితే ఇలా! తెలుగులో భలే మంచి రోజు సినిమా తర్వాత ఇప్పటి వరకు నటించలేదు. ప్రస్తుతం అడవి శేష్తో కలిసి గూఢచారి 2 సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి కానుంది. సమ్మర్ చివరి వరకు లేదా ఆగస్టులో సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. వామికా గబ్బీ తెలుగు సినిమాతో పాటు తమిళ్, పంజాబీ, హిందీ సినిమాల్లోనూ నటిస్తోంది. ఒకే సారి ఇన్ని భాషల్లో నటిస్తున్న హీరోయిన్ ఈమె అంటూ నెటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సగం సక్సెస్ అయినా పదేళ్ల పాటు ఈ అమ్మడి సినీ జర్నీ జెట్ స్పీడ్తో సాగుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం

# ప్రభాస్ ఫౌజీలో హాలీవుడ్ యాక్టర్

రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఫౌజీ. ఈ సినిమా అనౌన్స్మెంట్ నుంచే అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఫౌజీలో రజాకార్ల నేపథ్యంలో సాగే ఓ భారీ ఎపిసోడ్ ఉంటుందట. ఈ సీక్వెన్స్ సినిమాలోనే హైలైట్ గా నిలవనుందని అంటున్నారు. ఈ విషయం బయటికొచ్చిన దగ్గర నుంచి అందరికీ ఫౌజీపై ఇంట్రెస్ట్ పెరుగుతుంది.



ఫౌజీలో రజాకార్ల ఎపిసోడ్ లో ఎమోషన్స్ కు, యాక్షన్ కు పెద్ద పీట వేయబోతున్నారని దానికి సంబంధించిన సీన్స్ ను మార్చిలో షూట్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ ఎపిసోడ్ లో ఓ కీలక పాత్ర ఉందట. ఆ కీలక పాత్ర కోసం ఓ హాలీవుడ్ యాక్టర్ ను రంగంలోకి దింపుతున్నాడట డైరెక్టర్ హను. సదరు నటుడు ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలుగా మేకోవర్ అవుతున్నాడని తెలుస్తోంది. అయితే ఆ హాలీవుడ్ యాక్టర్ ఎవరనేది చిత్ర బృందం త్వరలోనే అనౌన్స్చేయనుందట. మొత్తానికి ఫౌజీ కోసం హను ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఫౌజీలో పవర్ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఉందని, మునుపెన్నడూ చూడని యాంగిల్ లో ప్రభాస్ ఈ ఫ్లాష్ బ్యాక్ లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మరో హీరోయిన్ కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. మరి అందులో నిజమెంతన్నది తెలియదు. ఏదేమైనా ఫౌజీ సినిమా ఏదొక అప్డేట్ తో నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.

అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. తనకంటూ స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్థానం మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన టాలెంటెడ్ హీరో.. స్నేహగీతం చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ సినిమాతో సోలో కథానాయకుడిగా తన కెరీర్ స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "నేను ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు అవుతుంది.. బ్యూటిఫుల్ జర్నీ నేను ఎంబీఏ చదువుకున్నా.. నాకు కేస్ స్టడీస్ అంటే ఇష్టం.. ఒక కంపెనీ ఎలా ఉండేది.. ఎలా పడిపోయింది.. ఎలా లేచింది.. ముందుకు ఎలా వెళ్లగలదు.. ఏం చేయొచ్చు.. అనే అంశాలను నేను చదువుతా.. నా కెరీర్ అంతా యూనిక్" అని సందీప్ కిషన్ చెప్పుకొచ్చారు. "నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.. ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా.. నేను చాలా మారాను.. ఇప్పుడు ఈరోజు ఒక గ్రేట్ డే.. బాధ్యత గల వ్యక్తిగా మారాను.. కొన్నేళ్ల క్రితం వ్యక్తికి ఇప్పుడికి చాలా డిఫరెన్స్ ఉంది.. 2010 ప్రస్థానం నుంచి 2014 వరకు బాగా సాగింది.. ఆ తర్వాత కాస్త బ్యాడ్ డేస్ వచ్చాయి" అని



తెలిపారు. "కెరీర్ లో ఇంకొంచెం బాగా చేస్తే బాగుంటుందని అనిపిస్తుంటుంది. అది కెరీర్ లో ఆ మాత్రం ఉండాలి.. చాలా మంది పోరాడుతున్నామని చెప్తారు. కానీ నేను అలా కాదు.. 15 ఏళ్ల నేను ఎప్పుడూ టాప్ డైరెక్టర్తో పని చేయలేదు, బ్లాక్ బస్టర్ ట్రెండ్ ను అనుసరించలేదు. టాప్ బ్యానర్ తో ఎప్పుడూ అనుబంధం కలిగి లేను " అని చెప్పారు. "అనిల్ గారు రెస్పెక్ట్ ఇచ్చారు.. స్పేస్ కన్నా గౌరవం ఇస్తున్నారు.. అది నాకు ఇష్టం.. అందుకే మళ్లీ ఆయనతో పని చేస్తున్నాను అని చెప్పారు. ఆ తర్వాత సినిమా ప్రమోషన్స్ కోసం మాట్లాడారు సందీప్. సినిమా ఫంక్షన్స్ కు సెలెబ్రెటీలు తీసుకురావడం కష్టమని హోస్ట్ అనగా.. అది ప్రతి రోజు కష్టమని తెలిపారు

## నివాస్ న్యూస్ సినిమా

# సీకే దేవత దెబ్బకు నగరంలో కర్ఫ్యూ



లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా దిశా పటానీ యూత్ గుండెల్లో నిదురిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా టీనేజీ, కాలేజీ బోయ్స్ నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఏజ్ తో సంబంధం లేకుండా అందరికీ కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటివ్వడమెలానో దిశాకు బాగా తెలుసు. అందుకే సీకే కంపెనీ ఈ భామను ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. 2020 కరోనా క్రైసిస్ కి ముందు నుంచే సీకే బ్రాండ్ కి దిశా పటానీ ప్రచారం చేస్తోంది. నాలుగేళ్లుగా ఈ బ్రాండ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత నిరభ్యంతరంగా దిశాకే చెందుతుంది. లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. రకరకాల ఇన్నర్ దుస్తుల్లో దిశా పటానీ ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. "మీ రోజువారీ భ్రమణం ఇలా మొదలవ్వాలి! అంటూ దిశా పటానీతో సీకే బ్రాండ్ ప్రచారం చేయిస్తోంది. కాల్విన్ క్లైన్ లోదుస్తులతో దిశా సీజన్ను ప్రారంభిస్తుంది. ఐకానిక్ కంఫర్ట్ లుక్ ఇదిగో అంటూ యూత్ ని టీజ్ చేసింది ఇన్స్టాలో దిశా పటానీ సీకే లోదుస్తుల్లో ఒంపుసొంపులు ప్రదర్శించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. ఇవన్నీ అంతర్జాలంలో క్షణాల్లో వైరల్ అయ్యాయి.